నమస్తే తెలంగాణ
మన రాష్ట్రం మన పత్రిక
NAMASTE TELANGANA

శుక్రవారం FRIDAY 16.8.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 14+4 Pages: 14+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 72 ‖ వెల (Price) రూ.6.50

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD
www.ntnews.com /ntdailyonline

వరలక్ష్మీ వ్రతం

శుక్రవారం, సూర్యోదయం: 5-59, సూర్యాస్తమయం: 6-41. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం వర్ష రుతువు శ్రావణ మాసం శుక్ల పక్షం తిథి: ఏకాదశి ఉదయం 9-40 వరకు, తదుపరి ద్వాదశి. నక్షత్రం: మూల పగలు 12-43 వరకు. వర్జ్యం: ఉదయం 11-09 నుంచి పగలు 12-44 వరకు, పునర్ వర్జ్యం: రాత్రి 9-58 నుంచి రాత్రి 11-30 వరకు. రాహుకాలం: ఉదయం 10-45 నుంచి పగలు 12-20 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-32 నుంచి ఉదయం 9-22 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 12-45 నుంచి పగలు 1-36 వరకు. అమృతకాలం: ఉదయం 6-22 నుంచి ఉదయం 7-57 వరకు. మఖ కార్తె, సింహ సంక్రమణం.

లౌకిక పౌరస్మృతి తక్షణావసరం

- ఇప్పుడున్నది మతపరమైన పౌరస్మృతి
- జమిలి ఎన్నికలకు పార్టీలు ముందుకు రావాలి
- బంగ్లాదేశ్‌లోని హిందువుల భద్రతపై 140 కోట్ల మంది భారతీయుల్లో ఆందోళన
- స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ప్రధాని

> 7

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

మాఫీ అరకొర.. రైతు కొరకొర

అసెంబ్లీ ఎన్నికలకు ముందు డిసెంబర్ 9 కల్లా రుణమాఫీ చేస్తామన్నారు. ఆ తర్వాత మాఫీపై మాటలు, తేదీలు మారుతూ వచ్చాయి. లోక్‌సభ ఎన్నికలకు ముందు ఊరూరా దేవుళ్ల పై ఒట్లు పెట్టి మరీ ఆగస్టు 15 నాటికి పూర్తిచేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ చెప్పకొచ్చారు. ఒకేదశలో అన్నది కాస్తా మూడు నాలుగు దశలైంది. తొలి రెండు దశల్లో మాఫీ కాకపోవడం నుంచి రైతులు ఇంకా తేరుకోకముందే.. '2 లక్షల వరకు రుణమాఫీ అయిపోయింది. అందరికీ చేసేశాం' అని సీఎం ప్రకటించేశారు. మొత్తం 32.5 లక్షలమంది రైతులకు మాఫీ చేస్తామన్నారు. కానీ చివరకు 22 లక్షల మందితోనే సరిపెట్టారు. మరి మిగిలిన రైతుల సంగతేంది? 31వేల కోట్లు మాఫీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. కానీ చేసింది 17,869 కోట్లే! సగం నిధులూ ఖర్చు కాకుండా మాఫీ ఎట్ల పూర్తయ్యింది? అర్హతలున్నా కొంతమందికి రుణమాఫీ కాలేదని సీఎం స్వయంగా చెప్పకొచ్చారు. కానివాళ్లు కలెక్టరేట్ కౌంటర్లలో దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. అంటే సాగుపనులన్నీ మానుకుని ఇక రైతులు రేపటినుంచి సర్కారీ దఫ్తర్ల చుట్టూ దరఖాస్తులు పట్టుకుని తిరగాలన్నమాట. ఇదీ.. కాంగ్రెస్ గ్యారెంటీ!

రుణమాఫీ పూర్తి చేశాం

- వరంగల్ రైతు డిక్లరేషన్‌ను అమలు చేశాం
- 2 లక్షల్లోపు రుణాల కోసం 18 వేలకోట్లు జమ
- నిరుద్యోగులకు ఇక ఏటా 60 వేల ఉద్యోగాలు
- రెండేండ్లలో సీతారామ ప్రాజెక్టు పూర్తిచేస్తాం > 3
- సవాల్‌కు కట్టుబడి హరీశ్ రాజీనామా చేయాలి
- వైరా బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్

పిడికిలెత్తిన పోడురైతులు

- పట్టాలివ్వకపోవడంపై సీఎం సభలో నిరసన
- పలువురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

> 3

ఆవేశంతో రంకెలేస్తే అబద్ధం నిజమైపోదు!

అబద్ధమే సిగ్గుపడే నీచమైన చరిత్రకు నాంది పలికిన సీఎం

- రైతుకే కాదు, దేవుడికీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ద్రోహం
- దేవుళ్లపై ఒట్లు పెట్టి మరీ రుణమాఫీని ఎగవేసిన సర్కార్
- కేటాయించిన రూ.26 వేల కోట్లలోనూ 9వేల కోట్లు కోత
- ఇంతలా దిగజారిన, దిక్కుమాలిన సీఎం మరొకరు లేరు
- రేవంత్ పాపాలు రాష్ట్రానికి శాపంగా మారొద్దు: హరీశ్‌రావు

హైదరాబాద్, ఆగస్టు 15 (నమస్తే తెలంగాణ): రుణ మాఫీ పేరుతో సీఎం రేవంత్‌రెడ్డి రైతులను దగా చేశారని మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. నోటికి వచ్చినట్టు దిగజారుడు భాషలో బీఆర్‌ఎస్‌ను తిడితేనో, తెచ్చిపెట్టుకున్న ఆవేశంతో రంకెలు వేస్తేనో అబద్ధాలు నిజాలు అయిపోవని అన్నారు. రేవంత్‌రెడ్డి రైతు ద్రోహానికే కాదు దైవ ద్రోహానికీ పాల్పడ్డారని మండిపడ్డారు. ఆగస్టు 15 నాటికి రాష్ట్రంలోని రైతులకు రూ.31వేల కోట్ల రుణమాఫీ చేస్తామని ఊదరగొట్టి అందులో రూ.9 వేల కోట్ల కోతపెట్టిన ఘనుడు రేవంత్‌రెడ్డి అని ధ్వజమెత్తారు. రేవంత్‌రెడ్డి సీఎంలా ప్రవర్తించటం లేదనే విషయాన్ని ప్రతి సందర్భంలోనూ నిరూపించుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఉమ్మడి > 3వ పేజీలో

రాష్ట్రానికి పట్టిన చీడ రేవంత్

- ఇంత అసభ్యత నిండిన ముఖ్యమంత్రి దేశంలోనే లేరు
- రేవంత్‌రెడ్డీ.. నీ భాషను పశువులు కూడా సహించలేవు
- హరీశ్ మెడలు వంచితేనే నువ్వు రుణమాఫీ చేసినవ్: పల్లా
- అమరుల స్థూపం వద్ద రేవంత్ ముక్కు నేలకు రాయాలి: సబిత
- దేవుళ్లనూ మోసం చేసిన పచ్చి అబద్ధాల కోరు రేవంత్: వేముల
- మూసీని కాదు ముఖ్యమంత్రి నోటిని ప్రక్షాళన చేయాలి: పాడి
- హరీశ్‌రావును తిడితే తప్పులు ఒప్పులై పోవు: కొత్త ప్రభాకర్‌రెడ్డి

> 3

కేసీఆర్ ఎత్తిపోతలు.. కాంగ్రెస్ ఉత్త కోతలు

- నెరవేరిన కేసీఆర్ జల సంకల్పం.. సీతారామ ప్రాజెక్టుతో ఉమ్మడి ఖమ్మం ప్రజల కల సాకారం
- 8 ఏండ్లుగా 7,400 కోట్లు ఖర్చు చేసిన బీఆర్‌ఎస్ ప్రభుత్వం.. 8 నెలల్లో 75 కోట్లు వెచ్చించిన కాంగ్రెస్ సర్కార్
- అయినా అంతా తామే కట్టినట్టు ముఖ్యమంత్రి, మంత్రుల బిల్డప్.. ప్రాజెక్టు మూడు పంప్‌హౌస్‌లు ప్రారంభం

ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతాంగానికి గోదావరి జలాలను అందించేందుకు వీలుగా రూపొందించిన సీతారామ ఎత్తిపోతల పథకానికి టేకులపల్లి మండలం రోళ్లపాడు వద్ద 2016 ఫిబ్రవరి 16న శంకుస్థాపన చేస్తున్న అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్. 8 ఏండ్లలో 7,400 కోట్లు ఖర్చు చేసిన కేసీఆర్ ప్రభుత్వం ప్రాజెక్టు నిర్మాణాన్ని దాదాపు పూర్తిచేసింది.

సీతారామ ప్రాజెక్టు పంప్‌హౌస్‌లను ప్రభుత్వం గురువారం ప్రారంభించింది. భద్రాద్రి జిల్లా పూసుగూడెం వద్ద నిర్మించిన పంపుహౌస్‌ను సీఎం రేవంత్ ప్రారంభించారు. బీజీ కొత్తూరు పంపుహౌస్‌ను మంత్రి కోమటిరెడ్డి, కమలాపురం పంపుహౌస్‌ను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు.

8 నెలలు గడిచిపోయాయి. ఒక్క పంప్‌నూ బిగించలేదు. ఒక్క మోటరైనా కొత్తగ పెట్టలేదు. పైగా సీతారామ ప్రాజెక్టే వృథా అన్నారు. ఖర్చు భారమని, అంచనాలు పెరిగిపోయాయని చెప్తూ వచ్చారు. తీరా ఇప్పుడు ఆ ప్రాజెక్టు తామే కట్టామని, క్రెడిట్ అంతా తమదేనని అంటున్నారు. కానీ ఖమ్మం ప్రజలకు తెలుసు. ప్రాజెక్టు ఎవరి ఆలోచనో! ఎవరి ప్రయత్నమో! ఎవరి కష్టమో! కాంగ్రెస్ పాలనలో తట్టెడు మట్టి కూడా తియ్యకుండా ఆగిపోయిన ప్రాజెక్టులను పట్టాలెక్కించి పరుగులు తీయించింది కేసీఆర్. ఒకటికాదు రెండుకాదు.. పదుల సంఖ్యలో ఎత్తిపోతల పథకాలను వేగంగా పూర్తిచేసిన ఘనత కేసీఆర్‌దే. ప్రభుత్వం మారిన తర్వాత కూడా.. సీతారామ ప్రాజెక్టు దాదాపు పూర్తయ్యిందని, తుదిమెరుగులు దిద్దితే రైతులకు నీళ్లందించవచ్చని ప్రభుత్వానికి కేసీఆర్ గుర్తుచేశారు. ఆయన చెప్పిన తర్వాత కదలిన ప్రభుత్వం.. గురువారం ప్రాజెక్టు పంప్‌హౌస్‌లను ప్రారంభించింది.

నిలదీసిన బీఆర్‌ఎస్ నేతల అరెస్ట్

- 'సీతారామ' నీళ్లివ్వాలన్న మాజీ ఎమ్మెల్యేలు
- రేగా, హరిప్రియ అరెస్ట్.. ఆందోళనతో ఉద్రిక్తం

> 3

నీళ్లు ఎత్తిపోసింది కొద్దిసేపే!

ప్రారంభంలో గంటైనా నడవని పంప్‌హౌస్‌లు

ఖాతా లేకున్నా యూపీఐ చెల్లింపులు

- త్వరలో డెలిగేటెడ్ పేమెంట్ సిస్టమ్
- పరిచయం కానున్న కొత్త ఫీచర్లు

> 8

ఎస్బీఐ వడ్డీరేట్ల పెంపు

- 10 బేసిస్ పాయింట్లు పెరిగిన ఎంసీఎల్‌ఆర్
- గృహ, వాహన, వ్యక్తిగత రుణాలు పిరం > 8

NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

12 Eggs Retail Rate	Ex Farm Live Bird kg	Dressed with Skin kg
₹ 56	87	158
	Retail Live Bird kg	Skin Less kg
	109	180

Conditions Apply.
Issued in the interest of consumers

అభయహస్తం కాదు కబంధ హస్తం!

వరల్డ్ బ్యాంక్ అప్పుల ఊబిలోకి రాష్ట్రాన్ని దించుతున్న కాంగ్రెస్ సర్కార్

- ప్రపంచబ్యాంకు ప్రాపకం కోసం ప్రభుత్వం పాకులాట
- అప్పులు తెస్తానంటూ ముఖ్యమంత్రి పంద్రాగస్టు సందేశం
- తక్కువ వడ్డీకే రుణాలిస్తారని గొప్పగా చెప్పుకొచ్చిన రేవంత్
- అదే జరిగితే ఆర్థిక సార్వభౌమాధికారాలు తాకట్టు పెట్టినట్టే
- సంక్షేమానికి ఎసరు పెట్టేలా బిగుసుకునే నిబంధనల చట్రం
- సర్కార్ తలొగ్గితే గ్యారెంటీలు గగనమే.. హామీలకు మంగళమే
- బాబు హయాంలో సంస్కరణల పేరిట ప్రైవేటీకరణ ఉచ్చు
- విద్యుత్తు సంస్కరణలపై నాటి పోరాటాన్ని మరువని ప్రజలు
- తెలంగాణలో 20 ఏండ్లుగా వినపడని ప్రపంచబ్యాంకు మాట
- అప్పుల యావలో ఇప్పుడు మళ్లీ తెరపైకి తెచ్చిన సీఎం రేవంత్

హైదరాబాద్, ఆగస్టు 15 (నమస్తే తెలంగాణ): తెలంగాణను ప్రపంచబ్యాంకు విషకౌగిలిలోకి చేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉవ్విళ్లూరుతున్నది. 'తక్కువ వడ్డీతో నిధులు ఇవ్వడానికి ప్రపంచబ్యాంకు సానుకూలంగా ఉన్నది' అని సీఎం రేవంత్‌రెడ్డి కొన్నాళ్లుగా పదే పదే చెప్తున్న మాట. ఇటీవల అమెరికా పర్యటనలోనూ ప్రపంచబ్యాంకు అధ్యక్షుడితో చర్చలు జరిపారు. హైదరాబాద్ 4.0, మూసీ ప్రక్షాళన, స్కిల్స్ యూనివర్సిటీ, ప్రజారోగ్య రంగానికి అప్పులు ఇచ్చేందుకు ప్రపంచబ్యాంకు సిద్ధంగా ఉన్నదని ప్రకటించారు. ఈ నిర్ణయంపై ఆర్థిక నిపుణులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ప్రపంచబ్యాంకు నుంచి > 10వ పేజీలో

గడువులోగా సాధ్యమయ్యేనా?

- మార్కెట్ ధర రూ.50 లక్షలైతే.. ఇస్తున్నది రూ.6 లక్షలే
- భూసేకరణపై రైతులను ఒప్పించాలంటూ కలెక్టర్లపై ఒత్తిడి
- ట్రిపుల్ ఆర్ భవితవ్యంపై సర్వత్రా అనుమానాలు > 5

బ్యాక్‌లాగ్‌లన్నీ జాబ్ క్యాలెండర్‌లోకే!

- గురుకుల పోస్టుల్లో డౌన్‌మెరిట్ లేనట్టే > 10
- ప్రాథమిక అంచనాలో 1700 నాన్‌జాయినింగ్స్
- డీఎస్సీ, జేఎల్ రిక్రూట్‌మెంట్ పూర్తయితే సగం ఖాళీ
- అన్నింటినీ వచ్చే క్యాలెండర్‌లోనే నింపేలా కసరత్తు
- డౌన్‌మెరిట్ పాటించాలని 6 నెలలుగా అభ్యర్థుల పోరాటం..అయినా అదేమీ పట్టని రాష్ట్ర ప్రభుత్వం

కరెంట్ కోతలు.. అడిగితే బూతులు

- ఫోన్ చేసిన వ్యక్తిపై విద్యుత్తు సిబ్బంది అసహనం
- మద్యం మత్తులో తిట్లు.. ఆడియో వైరల్
- నేడు సీఎండీకి ఫిర్యాదు చేయనున్న బాధితుడు

కాశీబుగ్గ, ఆగస్టు 15: గ్రేటర్ వరంగల్‌లోని కాశీబుగ్గ ఓసిటీ రోడ్డులోని సబ్‌స్టేషన్ పరిధి విద్యుత్తు అధికారులు వినియోగదారుడిని బూతులు తిట్టినట్టు సోషల్ మీడియాలో వైరల్ అయింది. గురువారం విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడటంతో కాశీబుగ్గ వినియోగదారుడు కరుణాకర్‌రెడ్డి విద్యుత్తు అధికారులకు ఫోన్ చేసి కరెంటు పోయిందని సమాచారం ఇచ్చాడు. దీంతో అధికారులు బూతులు తిట్టినట్టు ప్రచారం జరుగుతున్నది. అధికారి మద్యం మత్తులో ఉన్నట్టు తెలిసింది. ఇరువురి మధ్య మాటామాటా పెరగడంతో వినియోగ దారుడిని బూతులు తిట్టినట్టు తెలిసింది. స్వాతంత్ర్య దినోత్సవం రోజున మద్యం మత్తులో ఉన్న అధికారితోపాటు మరో ఉద్యోగి దూషించినట్టు ప్రచారం జరుగుతున్నది. కాశీబుగ్గకు చెందిన విద్యుత్తు ఏఈపై గతంలో ఆరోపణలు వచ్చినట్టు తెలిసింది. మద్యం మత్తులో బూతులు మాట్లాడిన అధికారుల ఫోన్ ఆడియో రికార్డులను విద్యుత్తు శాఖ సీఎండీ దృష్టికి తీసుకెళ్లనున్నట్టు బాధితుడు తెలిపాడు.

నమస్తే తెలంగాణ
ముల్కనూరు సాహితీ పీఠం [ముల్కనూరు, భీమదేవరపల్లి(మం), హనుమకొండ జిల్లా] సంయుక్త నిర్వహణలో

కథల ఊటకు వరాల మూట!

విజేతలు

వరాలిచ్చే తల్లి మహాలక్ష్మి..
శ్రీదేవి అనుగ్రహం కోసం ఆచరించేది వరలక్ష్మీ వ్రతం!
అక్షరాల్లో సలక్షణంగా తొణికిసలాడే ఆ కల్పవల్లి..
అందమైన కథల్లో
మరింత సుందరంగా భాసిల్లుతుంది.

ఈ కథల వ్రతంలో.. ఓ రచయితది చెలియలికట్ట దాటని ఆవేశం మరో కథకుడిది కట్టలు తెంచుకున్న ఆవేదన.. ఆలోచనలకు రెక్కలు తొడిగింది ఒకరైతే.. ఆప్యాయతలకు పెద్దపీట వేసింది మరొకరు!

ఈ పోటీ క్రతువులో.. అందరూ అందరే.. అక్షరాన్ని ఉపచారంగా ఎంచుకున్నవారే! భాషయాసలను నివేదనగా అర్పించినవారే!! అందుకే కాబోలు.. ఈ దఫా నమస్తే తెలంగాణ, ముల్కనూరు సాహితీ పీఠం కథల పోటీలో కథలు వరాల జల్లుగా వర్షించాయి. పాఠకులను హర్షింపజేసేందుకు సిద్ధమయ్యాయి.

బుద్ధి వికసించేలా..మనసు పురివిప్పేలా..తమ హృదిలోంచి కథలను ఆవిష్కరించిన రచయితలకు... వరలక్ష్మీ వ్రతం శుభాకాంక్షలతో కథల పోటీ- 2023-24 విజేతల జాబితా ప్రకటిస్తున్నాం. వెల్లువలా వచ్చిన వందలాది కథలను విశ్లేషించి.. అనేక దశల్లో వడబోసి.. అత్యుత్తమ కథలను ఎంపిక చేయడం.. సమరమే! ఈ కథా క్రతువులో అండగా నిలిచిన న్యాయనిర్ణేతలకు.. ఈ పోటీకి కథలను పంపడం గౌరవంగా భావించిన రచయితలకు... కృతజ్ఞతలు. లక్ష్మీ కటాక్షం పొందిన చదువులతల్లి బిడ్డలకు అభినందనలు.

ప్రథమ బహుమతి ₹50,000

అమ్మ చిరునామా
రచన: డా. ఎం. కోటేశ్వర రావు

ద్వితీయ బహుమతి ₹25,000
ఇసుక తైలం
రచన: సమ్మెట ఉమాదేవి

ద్వితీయ బహుమతి ₹25,000
ఒక మిలంతి కల
రచన: మల్లిపురం జగదీశ్

తృతీయ బహుమతి ₹10,000

డేగ
బొడ్డేడ బలరామ స్వామి

రిక్తే
సయ్యద్ గఫార్

చేజారి పోనీకు
గుమ్మడి రవీంద్రనాథ్

.. ఇంకా ఎనిమిది విశిష్ట బహుమతులు, పది ప్రత్యేక బహుమతులు, ఇరవై ప్రోత్సాహక బహుమతులు, ఇరవై నాలుగు సాధారణ బహుమతులు.

బహుమతి ప్రదానోత్సవ వేదిక, తేదీ త్వరలోనే ప్రకటిస్తాం. అతి త్వరలోనే కలుసుకుందాం. కలాల కరచాలనాలకు సిద్ధమవుదాం. అక్షరాల దోస్తులతో అలయ్ బలయ్ చేసుకుందాం. కథాజగత్ సహోదరులతో ముచ్చట్లు పెట్టుకుందాం. బహుమతి ప్రదానవేళ చప్పట్లు కొట్టుకుందాం.

విజేతల పూర్తి జాబితా కోసం నేటి జిందగీ, www.ntnews.com చూడండి.